

రూ.500 కోట్లతో గ్రామీణ రోడ్ల అభివృద్ధి
పీఆర్ రోడ్ల ఆధునీకరణకు రూ.15.59 కోట్లు మంజూరు
అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల వర్తింపు
బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ రోడ్లు
కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
8



డైరీ ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

సమాజంలో అధికారుల పాత్ర కీలకం

» అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

రంగారెడ్డి అర్బన్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఉద్యోగుల పాత్ర ముఖ్యమైందని అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం 2025 సంవత్సరం డైరీని టీజీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాసరావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలకు చేరవేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జీజీవోఎస్ జిల్లా అధ్యక్షుడు రామారావు, టీజీవోస్ సెంట్రల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, శ్యామ్, నరహరి, గంప శ్రీనివాస్, పరమేశ్వర్‌రెడ్డి, శిరీష, సుజాత, రంగారెడ్డి కార్యదర్శి సురేష్‌కుమార్ నేరీ, అసోసియేట్ అధ్యక్షుడు పీసీ వెంకటేష్, కోశాధికారి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కంటి వెంకటేశ్, అలివేలు, రేవతి, బాలరాజు, లక్ష్మణస్వామి, అనిత, మహేశ్వరి, సుజాత, వెంకటేశ్వర్లు, నరేందర్, సైదమ్మ, రాకేష్, మహేందర్, నాగేశ్వర రావు, సుజాత, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో సుశీందర్‌రావు

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి

» జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు

చేవెళ్ల, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు సూచించారు. మంగళవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో చేవెళ్ల డివిజన్ స్థాయి ప్రధానోపాధ్యాయులకు సర్వీస్ రూల్స్, ఇన్‌కమ్ టాక్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. సర్వీస్‌లో తెలియని విషయాలు చాలా ఉంటాయని, ఇలాంటి అవగాహన సదస్సులతో ఎంతో తెలుస్తుందన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పదో తరగతిలో మంచి ఫలితాలు తీసుకువచ్చేలా విద్యార్థులకు బోధించాలన్నారు. సమావేశంలో ఎంఈవోలు పురందాస్, రాష్ట్ర ప్రధాన ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిధర్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ రెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నరసింహరావు, ఐటీ నిపుణుడు రవి కుమార్, ఆయా మండలాల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

రకరకాల వనమూలికలు

వికారాబాద్‌కు ఓ ప్రత్యేకత ఉంది. అక్కడున్న అటవీ ప్రాంతంలో ఉష్ణోగ్రత సాధారణం కన్న 2, 3 శాతం తక్కువగా ఉంటుంది. నిజాం పాలకులు ఆ ప్రాంతంలో అనేక ఔషధ మొక్కలు నాటారు. దీనికి తోడు రకరకాల వనమూలికలు ఉన్నాయి. టీబీ వచ్చిన వారిని రెండు నెలలు ఆ ప్రాంతంలో ఉంచితే మందులు లేకుండా జబ్బు నయమవుతుందంటే అతిశయోక్తి కాదు.

-ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



ఎక్స్‌పీరియం పార్కులోని ఓ ప్రదేశం

ఎకో టూరిజం హబ్‌గా వికారాబాద్

'ఎక్స్‌పీరియం' ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

- ఎక్స్‌పీరియం ఎకో పార్కు ఏర్పాటు అభినందనీయం
- హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, మెగాస్టార్ చిరంజీవి
- పార్కు అధినేత రామ్‌దేవ్‌ను ప్రశంసించిన సీఎం
- వనజీవి రామయ్య దంపతులకు రూ.50 వేల చెక్కు అందజేత



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, పక్కన మంత్రి జూపల్లి, మహేందర్‌రెడ్డి, చిరంజీవి

రంగారెడ్డి అర్బన్/శంకర్‌పల్లి/చేవెళ్ల/మొయినాబాద్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): త్వరలోనే పూర్తి స్థాయిలో వికారాబాద్ ప్రాంతాన్ని ఎకో టూరిజంగా అభివృద్ధి చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. చేవెళ్ల నియోజకవర్గం పొద్దుటూరులో మంగళవారం ఎకో ఫ్రెండ్లీ ఎక్స్‌పీరియం పార్కును ఆయన మంత్రి జూపల్లి కృష్ణారావు, మెగాస్టార్ చిరంజీవి, ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఎక్స్‌పీరియం పార్కు అధినేత రామ్‌దేవ్ ముఖ్యమంత్రికి పూలబొకే అందజేసి స్వాగతం పలికారు. ప్రారంభోత్సవం అనంతరం ముఖ్యమంత్రితో పాటుగా చిరంజీవి, మంత్రి జూపల్లి కృష్ణారావులను ఎలక్ట్రికల్ వాహనంలో తిప్పుతూ పార్కులో కొంత ప్రాంతాన్ని చూపించారు. వృక్షాల మధ్య ఆహ్లాద వాతావరణంలో

మిగతా 7వ పేజీలో...

రోడ్లు బాగు చేయాలి: ఎమ్మెల్యే యాదయ్య



లండన్, ప్యారిస్ కాదు మన హైదరాబాద్‌కు వన్నె తెచ్చేలా ఎక్స్‌పీరియం పార్కు ఉందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. దేశంలోనే ఈ ప్రాంతాన్ని నంబర్ వన్‌గా చేస్తునందుకు చైర్మన్ రామడగు రామ్‌దేవ్ రావును అభినందిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ నగరానికి కూతవేటు దూరంలో ఉన్న చేవెళ్ల నియోజకవర్గం రానున్న రాజుల్లో పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో రోడ్లు బాగా లేకపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. అలాగే చిల్కూరు నుంచి ఎన్కెపల్లి, వికారాబాద్ వెళ్లే రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుందని ఈ రోడ్డును నాలుగు లైన్ల రోడ్డు వేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. రాబోయే కాలంలో చాలా మంది పర్యాటకులు పార్కుకు వచ్చే అవకాశం ఉన్నందున ఈ రోడ్డుకు విస్తరించాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు.

అనంతగిరి.. పర్యాటక సిరి

అభివృద్ధికి ప్రభుత్వం అడుగులు

- స్వదేశీ దర్శన్ 2.0 కింద ఎంపిక
- ఇప్పటికే 213 ఎకరాల్లో సర్వే పూర్తి
- తొలిదశలో రూ.38 కోట్లు కేటాయింపు
- దావోస్‌లో వెయ్యి కోట్లతో ఓ సంస్థతో ఒప్పందం
- పొద్దుటూరు సభలో సీఎం రేవంత్‌రెడ్డి నోట అనంతగిరి పర్యాటకం మాట



అనంతగిరిలో వ్యూ పాయింట్ స్పాట్

వికారాబాద్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఊటీగా ఖ్యాతి పొందిన అనంతగిరి కొండలను పర్యావరణ పర్యాటక (ఎకో టూరిజం) కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. రెండు దశాబ్దాల ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష సాకారమయ్యే దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. అనంతగిరి కొండల్లో టూరిజంను అభివృద్ధి పరిచేందుకు 213 ఎకరాలను రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ(టీజీటీడీసీ)కు అప్పగించారు. జోన్-1లో 177 ఎకరాలు, జోన్-2లో 36 ఎకరాలను కేటాయిస్తూ విభజించారు. దీంట్లో 50.05 ఎకరాలను ఈ ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా కేటాయించారు.

స్వదేశీ దర్శన్ కింద ఎంపిక

కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో స్వదేశీ దర్శన్ 2.0 పథకం కింద అనంతగిరిని ఎంపిక చేసింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న ఈ ప్రాంతాన్ని టూరిజం కేంద్రంగా అభివృద్ధి పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.158 కోట్లు మంజూరు చేసింది. మూడు దశల్లో పనులు చేపట్టాలని ప్రతిపాదించగా, డీపీఆర్ ప్రకారం మొదటి విడతలో రూ.38 కోట్లతో

మిగతా 7వ పేజీలో...



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో విద్యార్థినికి గోల్డ్‌మెడల్

యాచారం, జనవరి 28(ఆంధ్రజ్యోతి): అండర్-17 అథ్లెటిక్స్ పోటీల్లో యాచారం ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న అక్షిత గోల్డ్‌మెడల్ సాధించింది. మంగళవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో రాష్ట్ర స్థాయి అండర్-17 విభాగంలో 100, 200 మీటర్ల లాంగ్‌జంప్ పోటీల్లో పాల్గొని గోల్డ్‌మెడల్ సాధించింది. వచ్చేనెల 17 నుంచి 20 వరకు చెన్నైలో జరగనున్న జాతీయస్థాయి పారాఅథ్లెటిక్స్ పోటీల్లో ఆమె పాల్గొననున్నారు. ఈమేరకు అక్షితను యాచారం ఎంపీడీవో జి.నరేందర్‌రెడ్డి, సీఐ నర్సింహారావు, అర్జున అవార్డు గ్రహీత జీవంజి దీప్తి, పారా మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ప్రశాంత్, ప్రధానోపాధ్యాయుడు నర్సింహ, పీడీ మల్లేష్, ఉపాధ్యాయులు అక్షిత, ఆమె తల్లిదండ్రులను అభినందించారు.



భూమి కేటాయింపు పత్రాన్ని ప్రిన్సిపాల్‌కు అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్

పాలిటెక్నిక్ కళాశాలకు భూమి కేటాయింపు

షాద్‌నగర్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ పాలిటెక్నిక్ కళాశాలకు ప్రభుత్వం భూమి కేటాయించింది. ఎంతోకాలంగా కాలేజీకి భూ కేటాయింపు జరగకపోవడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో ఎట్టకేలకు ప్రభుత్వం భూమి కేటాయించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కళాశాల నిర్మించేందుకు మండల పరిధిలోని లింగారెడ్డిగూడ శివారులో అలీసాబ్‌గూడ వద్ద మూడెకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎమ్మెల్యే కృషితో పాలిటెక్నిక్ కళాశాలకు భూమి కేటాయించడం షాద్‌నగర్ ప్రాంత ప్రజలకు శుభసూచకమని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ పరమేశ్వర్, శాఖాధిపతులు విజయ్‌కుమార్, లక్ష్మయ్య, ప్రసాద్, ఏవో శ్రీతల్ మంగళవారం క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భూమి కేటాయింపు పత్రాన్ని ఎమ్మెల్యే వారికి అందజేశారు.

అపరాల సాగుతో అధిక లాభాలు

» డీఏవో నర్సింహారావు

కేశంపేట, జనవరి 28(ఆంధ్రజ్యోతి): యాసంగిలో అపరాలు(మినుములు, పెసర) సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని, పంట మార్పిడి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి(డీఏవో) నర్సింహారావు అన్నారు. మండల పరిధిలోని అల్వాల రైతువేదికలో మంగళవారం నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేతలు రైతులకు యాసంగి సాగుపై అవగాహన కల్పించారు. నాబార్డ్, నాబ్‌కాన్ సంస్థల నుంచి ఏవిధంగా రుణాలు తీసుకోవాలో వివరించారు. అనంతరం డీఏవో మాట్లాడుతూ మినుములు, పెసర సాగు చేయాలని సూచించారు. అపరాల సాగుతో భూసారం పెరుగుతుందని తెలిపారు. షాద్‌నగర్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు రాజారత్నం, మండల వ్యవసాధికారి శిరీష, ఏఈవోలు వినయ్, సుధ, నిఖిల్, రాజేశ్వరి, ప్రశాంత్ పాల్గొన్నారు.

108లో ఉద్యోగావకాశాలు

కందుకూరు, జనవరి 28(ఆంధ్రజ్యోతి): ఈఎంఆర్ఐ(108) సంస్థలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఆ సంస్థ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. 108 అంబులెన్స్‌లో పైలెట్ పోస్టుకు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, 23 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఎల్ఎంవీ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఈఎంటీ పోస్టుకు ఎంఎల్‌టీ, డీఎంఎల్‌టీ, ఏఎన్ఎం, ఎంపీహెచ్‌ఏ, జీఎన్ఎం, బీఎస్సీ(బీజెడ్సీ) ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులు ఈనెల 30న ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ వైద్యారోగ్య కేంద్రంలోని 108 కార్యాలయంలో నిర్వహించనున్న ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు. మరింత సమాచారం కోసం 91007 99167, 93937 78877 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటున్నది మాలలే..

ఫిబ్రవరి 7న డప్పుచప్పుళ్లతో హైదరాబాద్ తరలిరావాలి: మంద కృష్ణమాదిగ

మహేశ్వరం, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): దేశంలోని రాజకీయ పార్టీల మద్దతుతోపాటు 59 కులాల మద్దతు మాదిగలకే ఉన్నప్పటికీ వర్గీకరణ కోసం 30 ఏండ్లుగా చేస్తున్న పోరాటానికి మాలలు అడ్డుపడుతున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే వెయ్యి గొంతుకలు, లక్ష డప్పుల సభను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో డప్పు కళాకారులతో భారీ ర్యాలీ, సన్నాహక సమావేశం నిర్వహించారు. దీనికి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నా కొంత మంది ఆ పార్టీలోని మాల నాయకులు వ్యతిరేకిస్తున్నారని, వారి వల్లనే తెలంగాణలో వర్గీకరణ ప్రక్రియ ముందుకు సాగడంలేదని ఆరోపించారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా వర్గీకరణ పోరాటం చివరి దశకు చేరుకుందన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, మేధావుల మద్దతు వర్గీకరణకు ఉందన్నారు. వర్గీకరణకు అనుకూలమని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పి నాలుగు నెలలు గడిచినా వర్గీకరణలో ఎలాంటి ఉలుకూపలుకూ లేదన్నారు. వర్గీకరణను అడ్డుకుంటున్న వారిలో వివేక్ వెంకటస్వామితో పాటు మల్లు భట్టివిక్రమార్క ఉన్నారన్నారు. దీంతో ముఖ్యమంత్రి వర్గీకరణపై అనుకూల ప్రకటన చేయలేకపోతున్నారన్నారు. తెలంగాణాలో నూటికి 70 శాతం మాదిగలున్నా మాలల పెత్తనమే సాగుతుందని వ్యాఖ్యానించారు. మాదిగల సత్తా ఏంటో చూపిస్తామని, మాదిగ దండోరా ఏ కులానికో, మతానికో పరిమితం కాదన్నారు. తెలుగు గడ్డపై మాదిగల పోరాటాలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం తనకు పద్మశ్రీ అవార్డు ఇచ్చిందని, దీనిని కొందరు రాజకీయంగా చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బోసుపల్లి ప్రతాప్, సురేందర్, నర్సింహ, చంద్రయ్య, వత్తుల రఘుపతి, ఆనందం, బక్కని రవి, రావుగల్లబాబు, మద్దిలేటి, శివశంకర్, ప్రశాంత్, కృష్ణ, ఎర్రగణేష్, సత్తయ్య, అర్జున్, జంగయ్య, సాయులు పాల్గొన్నారు.



మహేశ్వరంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ



మాట్లాడుతున్న కూనంనేని సాంబశివరావు

పేదల గుడిసెలకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలి

సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

చేవెళ్ల, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలపై సమగ్రంగా చర్చించి పరిష్కరించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి అయినా ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. సీపీఐ చేవెళ్ల నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో మంగళవారం నిర్వహించారు. సమావేశంలో సాంబశివరావు మాట్లాడుతూ.. చేవెళ్లలో పేదలు వేసుకున్న గుడిసెలకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని కోరారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేసే గొప్ప సిద్ధాంతం ఉన్న పార్టీ సీపీఐ అని చెప్పారు.

జక్కేపల్లి శివారులో చిరుతపులి కలకలం!

యాలాల, జనవరి 28, (ఆంధ్రజ్యోతి): మండలంలోని జక్కేపల్లి శివారు లో చిరుత సంచరిస్తుందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు అమృతప్ప, గురువేష్ మంగళవారం ఉదయం పొలానికి వెళ్లగా చిరుత పులిని గమనించామని పోలీసు, ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న అధికారులు ఘటనాస్థలాన్ని పరిశీలించి చిరుతపులివి కావని, వేరే అడవి జంతువులు అయి ఉండొచ్చన్నారు. గ్రామస్తులు భయాందోళనకు గురికావద్దని యాలాల ఎస్ఐ గిరి, ఫారెస్ట్ ఆఫీసర్ సూచించారు.

'హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఖర్గే వ్యాఖ్యలు'

షాద్‌నగర్ అర్బన్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): గంగలో మునక వేస్తే దారిద్ర్యం పోతుందా అంటూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆక్షేపనీయమని, కుంభమేళా ను దృష్టిలో పెట్టుకుని హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్ష స్థానంలో ఉన్న ఖర్గే హిందువుల సంస్కృతి, సంప్రదాయాలను కించపరిచేలా మాట్లాడడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మొదటి నుంచి సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తూ, అవమాన పరుస్తూ మాట్లాడడం సరికాదని తెలిపారు. హిందువులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీ.. త్వరలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని శ్రీవర్ధన్‌రెడ్డి హెచ్చరించారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీఐ వాసు

షాద్‌నగర్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని ఎంపీఐ వాసు అన్నారు. విద్యార్థుల మేధస్సును పెంచేందుకు వ్యాసరచన పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపులో భాగంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంపీఐ వాసు, ఆర్టీసీ డిపో మేనేజర్ ఉషలు కలిసి మంగళవారం బహుమతులు అందజేశారు. షాద్‌నగర్ డిపోలో ఉత్తమ డ్రైవర్లు లక్ష్మయ్య, రవిందర్, రాములులను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్రతలో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న రవీందర్‌యాదవ్

దోమ, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని జిల్లా టీబీ అధికారి రవీందర్‌యాదవ్ అన్నారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. డెలివరీరూమ్, ఫార్మసీరూమ్, ల్యాబ్‌రూమ్‌లను తనిఖీచేసి సంతృప్తి వ్యక్తంచేశారు. అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ గురించి అవగాహన కల్పించారు. ప్రతీ నెలలో 10నుంచి 20వరకు కచ్చితంగా ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి రజిత, సిబ్బంది పాల్గొన్నారు.

ఈనెల 31న బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మాన్‌ఘాట్
భ్రమరాంబ - కూకట్‌పల్లి కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం
శ్రీరాములు 70ఎంఎం - మూసాపేట జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం
తాళ్ళూరి కాంప్లెక్స్ ఎ/సి - ఇసిఐఎల్ రాజ్యలక్ష్మి 70 ఎంఎం - ఉప్పల్
రంగ 70ఎంఎం - జీడిమెట్ల లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్
లక్ష్మి కళామందిర్ 70 - అల్వాల్ మరియు
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 31న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినిప్లెడ్ ఎ/సి - మూసాపేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి
DEEPA ARTS

ఈనెల 31న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినిప్లెడ్ - మూసాపేట్
MEGHANA FILMS 9246585220

ఈనెల 31న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 - నారాయణగూడ 11.00am, 6.00pm
లక్ష్మీకళ సినిప్లెడ్ - మూసాపేట్
NTR CINEMAS

ఈనెల 31న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినిప్లెడ్ - మూసాపేట్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్
ఫోరమ్‌మాల్ - కూకట్‌పల్లి
VEERAVALLI FILMS THRU PARAMJYOTHI FILMS 9676911719



శాంతి 70ఎంఎం - నారాయణగూడ
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45am
SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

SANKRANTI BLOCKBUSTER
విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి
కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

BLOCKBUSTER HUNTING
విజయవంతమైన 3వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

BLOCKBUSTER PONGALU
విజయవంతమైన 3వ వారం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
SVC యాదగిరి 70ఎంఎం - సంతోష్‌నగర్
Dolby atmos 4k laser projection with Luxary Seats
మల్లిఖార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్

ఫిబ్రవరి 1న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినిప్లెడ్ - మూసాపేట్
MEGHANA FILMS 9246585220

SUPER HIT నేడే చూడండి



PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00am
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 4.20pm
PVR ఆర్.కె. బంజారాహిల్స్ 4.25pm
ఏ.ఎం.బి - గచ్చిబౌలి 12.55pm
అశోక మాల్ 10.50pm
5.30pm
దీప్తి - నిజామాబాద్ 1.45pm
శ్రీనివాస - కరీంనగర్ 7.40pm
తిరుమల - సూర్యాపేట్ 7.20pm
శ్రీదేవి - హన్మకొండ 4.30pm
జెమిని థియేటర్ 70 - మంచిర్యాల

వీధి దీపాల ఏర్పాటు



తాండూరు, జనవరి 28(ఆంధ్రజ్యోతి): తాండూరు మున్సిపాలిటీలో 'చిమ్మచీకట్లు వీధి దీపాలు ఏర్పాటులో విఫలం' అనే శీర్షికన ఈ నెల 23న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మున్సిపల్ అధికారులు వీధి దీపాలు లేని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేశారు. ప్రధానంగా డాగ్ బంగ్లా రోడ్డు మార్గంలో ఆరు స్తంభాలపై లైట్లను ఏర్పాటు చేశారు.

పల్లె రహదారులకు మహర్దశ

- ఆర్థిక శాఖ గ్రీన్‌సిగ్నల్
- 17 రోడ్లకు ఎంఆర్‌ఆర్ గ్రాంటు

రూ.15.20 కోట్లు మంజూరు



ఖానాపూర్ రోడ్డు

తాండూరు, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): తాండూరు నియోజకవర్గంలోని పల్లె రహదారులకు మంచి రోజులు వచ్చాయి. నియోజకవర్గ కేంద్రానికి లింకుగా ఉన్న రోడ్లతో పాటు అధ్వాన్న స్థితిలో ఉన్న రహదారులకు ఆర్థికశాఖ పనులు చేపట్టేందుకు ఆమోదం తెలుపుతూ జీవో నంబర్-59ను జారీచేసింది. నియోజకవర్గంలోని 17రోడ్లకు ఎంఆర్‌ఆర్ గ్రాంటు కింద రూ.15కోట్ల 20లక్షలు మంజూరు కోసం ఆర్థికశాఖ ఆమోదం తెలిపింది. జినుగుర్తి నుంచి సంకిరెడ్డిపల్లి, రహదారికి రూ.కోటి, సంకిరెడ్డిపల్లి నుంచి దారనివాగు తండా రోడ్డుకు రూ.50లక్షలు, పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి రాంపూర్ వరకు రూ.41లక్షలు, పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి గోనూర్ వరకు రూ.71లక్షలు, పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి బిజ్వార్ వరకు రూ.61లక్షలు, పెద్దేముల్ నుంచి పెద్దేముల్ తండా రహదారికి రూ.20లక్షలు, హన్మపూర్ పీడబ్లూఎక్స్ రోడ్డు నుంచి సంకిరెడ్డిపల్లి వయా జయరాం తండా రోడ్డు కు రూ.2కోట్లు, అప్రోచ్ రోడ్డు నుంచి ఇందోల్ వరకు రోడ్డుకు రూ.35లక్షలు, గిర్మాపూర్ ఎక్స్ రోడ్డు నుంచి చింతామణిపట్నం వయా గిర్మాపూర్ తండా రూ.83.50లక్షలు, పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి ఖానాపూర్ వరకు రూ.67లక్షలు, యాలాల మండలం యాలాల పిడబ్ల్యూడి రోడ్డు నుంచి వయా విశ్వనాథ్‌పూర్ మీదుగా కమల్‌పూర్ వరకు రూ. కోటి75లక్షలు, పిడబ్ల్యూడి రోడ్డు నుండి కమల్‌పూర్ వరకు రూ.21లక్షలు, పీడబ్ల్యూడీ నుంచి తిమ్మాయిపల్లి వరకు రూ.32లక్షలు, పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి నాగసమందర్ వరకు రూ.71లక్షలు, బషీరాబాద్ మండలం బషీరాబాద్ నుంచి దామర్‌చేడ్ మీదుగా కొత్లాపూర్ రోడ్డుకు రూ.3కోట్ల 25లక్షలు, మైల్వార్ నుంచి కంసాన్‌పల్లి(బి) రోడ్డుకు రూ.50లక్షలు, పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి మంతన్‌గౌడ్ రోడ్డుకు రూ.58లక్షలు కేటాయించారు.

ఏడాదిలో రోడ్లన్నీ పూర్తి చేస్తాం



నియోజకవర్గానికి అనుసంధానంగా ఉన్న రోడ్లన్నింటినీ ఏడాదిలో పూర్తిచేస్తాం. గ్రామీణ రోడ్లను ఉపాధి హామీ కింద నిధులు కేటాయించి రహదారులన్నింటినీ బాగు చేయిస్తాం. ఏ ఒక్క ఊరికీ రోడ్డు బాగా లేదనే పరిస్థితి లేకుండా సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్ సహకారంతో ప్రతీపల్లెకు రోడ్డు వేయిస్తా. సీఎం ప్రత్యేక గ్రాంటును విడుదల చేయించారు.


- బి.మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్యే, తాండూరు

లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు లేకుండా చూడాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న కాంతయ్య

మూడుచింతలపల్లి, జనవరి 28(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరగకుండా అధికారులు చూడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య కోరారు. క్యాసారంలో మంగళవారం నిర్వహించిన జిల్లా సమితి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో కాలయాపన చేస్తున్నదన్నారు. గ్రామ సభల్లో ఎంపిక చేసిన లబ్ధిదారులకు తగిన న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తప్పెట్ల రాములు, తోటపల్లి శంకర్, మహాలక్ష్మి, నరేంద్రచారి, నీలిమ, వెంకటేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,9.30

ఏ.ఎం.బి. - గచ్చిబౌలి 4.15pm
ఏషియన్ రాధిక - కాప్రా 4.30,10.35
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.05,10.30
ఏంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50,4.45
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.50,10.40
ఏషియన్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45,7.35
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,7.35
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,6.15
సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,4.35,10.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,4.25,10.30

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.35pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.00, 7.25
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 1.10pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 5.15,11.00
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 4.05pm
PVR ... 1.35,4.00
PVR ... 1.40,11.00
PVR ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 5.25pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 12.00pm
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 1.00pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.50pm
INOX ... 11.20am
INOX ... 11.00, 7.40
INOX నెక్సస్ సత్య - కూకట్‌పల్లి 11.00, 7.45
INOX ... 2.00pm
... 11.00, 4.20
... 1.15, 7.40
... 4.45pm
... 11.10, 11.10
... 12.55pm
... 4.40pm
... 10.10pm
... 1.50pm
... 1.00pm
... 1.00pm
... 4.40pm
... 10.30,1.30
... 2.00, 7.00
... 12.30, 7.30
... 7.00pm
... 10.30, 7.40
... 11.30, 4.40
... 10.10, 8.10
... 10.30, 1.30pm

SUPER HIT నేడే చూడండి



ఏ.ఎం.బి - గచ్చిబౌలి 1.05pm
సత్యం - అమీర్‌పేట్ 10.00, 7.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.40pm
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 1.00pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.55pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.55pm
PVR గలేరియా - పంజాగుట్ట 7.55pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 4.30pm
PVR ... 11.00pm
PVR ... 10.55pm
PVR ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 1.35pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 7.05pm
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 10.40pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.15pm
INOX జిఎస్ఎమ్ - మలేసియన్ టౌన్‌షిప్ 2.30pm
INOX నెక్సస్ సత్య - కూకట్‌పల్లి 4.00pm
INOX ... 1.40pm
ఏ.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 1.15pm
మంత్రామాల్ - అత్తాపూర్ 4.55pm
సుధా - శాలిబండ 2.10pm
... - ఉప్పల్ 1.15pm
... - కొంపల్లి 4.20,11.00
... - కూకట్‌పల్లి 2.40pm
... 10.30pm
... 4.40pm
... - చందానగర్ 10.30pm
... 4.20pm
... 4.20pm
సినీ మార్ట్ - ఆర్.సి.పురం 1.25,7.35
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40pm
ఏంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25,10.30
... - ఉప్పల్ 1.40pm
... - చందానగర్ 1.45, 10.40
ఏషియన్ లక్ష్మీకళ - మూసాపేట్ 2.30pm
... - కూకట్‌పల్లి 10.45pm
మూవీటైమ్ - అమీర్‌పేట 1.00pm
... - గచ్చిబౌలి 12.00pm
... - నల్లగండ్ల 1.35pm

పెద్ద చెరువు పూడ్చివేతలపై అధికారుల సీరియస్

అక్రమార్కులపై క్రిమినల్ కేసులు



చెరువు కట్ట తూములు మూసి వేస్తున్న కూలీలు

మేడ్చల్ టౌన్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ పెద్ద చెరువును పూడ్చేప్రయత్నం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టడానికి అధికారులు సన్నద్ధమవుతున్నారు. అదేవిధంగా చెరువు నీరు ఖాళీ చేయటానికి అక్రమంగా ఎత్తేసిన తూములను తిరిగి అధికారులు మూయించారు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో చెరువు పట్ల వస్తున్న వరుస కథనాలపై స్పందించిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు మంగళవారం చెరువు పరిసరాల్లో తనిఖీలు నిర్వహించారు. కాగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి సుతారిగూడ సమీపంలోని పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ స్థలంలో కొందరు మట్టి డంపింగ్‌చేసి చెరువును పూడుస్తున్నారని అధికారులు గుర్తించారు. దీంతో పక్కనే ఉన్న వెంచర్ యజమానులను ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సంప్రదించగా చెరువు పూడ్చి వేతతో తమకు సంబంధం లేదని చెప్పటంతో ఇరిగేషన్ అధికారులు పంచనామా చేసి పూర్తి నివేదికను స్థానిక తహసీల్దార్ శైలజకు సమర్పించారు. దీంతో చెరువు పరిసరాల్లో మట్టి డంపింగ్ చేసి చెరువును పూడ్చే ప్రయత్నం చేస్తున్న వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలంటూ తహసీల్దార్ ఆదేశాలు జారీ చేశారు. చెరువును పూడ్చే ప్రయత్నం చేస్తున్న విషయం స్పష్టంగా అర్థమవుతుందని, చెరువు పరిసరాల్లో ఉన్న రియల్‌ఎస్టేట్ వెంచర్ వారు ఇలాంటి చర్యలకు పాల్పడితే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తహసీల్దార్ శైలజ హెచ్చరించారు.

ఎత్తేసిన చెరువు తూముల మూసివేత

చెరువులో నీటిని ఖాళీ చేయడానికి నెలరోజులుగా చెరువు తూములను ఎత్తేసిన వారిపట్ల ఇరిగేషన్ ఏఈఈ పి.నిఖిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎత్తేసిన తూములను దగ్గరుండి మూయించి నీరు చెరువు నుంచి బయటికి రాకుండా చేశారు. చెరువు నుంచి వృథాగా వస్తున్న నీటి కాలువల తూముల వద్ద ఇసుక, కంకర వేసి తూములు ఎత్తేయకుండా చర్యలు తీసుకున్నారు. ఎవరైనా తూముల ద్వారా నీటిని విడుదల చేస్తే వారిపై క్రిమినల్ కేసు పెడుతామని ఏఈఈ నిఖిత హెచ్చరించారు. చెరువు పరిధిలోని ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు చేపట్టే వారిపట్ల కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. పెద్దచెరువు పరిసరాల్లో ఏర్పాటు చేసిన ఎఫ్‌టీఎల్ హద్దు రాళ్లను ఎవరైనా తొలగించినా, చెరువు పరిసరాల్లో అక్రమంగా తవ్వకాలు జరిపినా, నిర్మాణాలు చేపట్టినా వారిపై చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. ఇకపై తమ సిబ్బందితో ఎప్పటికప్పుడు చెరువు పరిసరాలపై నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.

30ఏళ్ల ఉద్యమానికి న్యాయం దక్కింది



సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

ఘట్‌కేసర్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ చేపట్టిన 30ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి సుప్రీంకోర్టు తీర్పుతో న్యాయం దక్కిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని శివాస్ ఫంక్షన్‌హాల్‌లో ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు-వేల గొంతుల మేడ్చల్ జిల్లా సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి చేసి తమ ఆవేదనను సమాజానికి చాటడానికే వర్గీకరణ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తున్నట్లు వివరించారు. ఫిబ్రవరి 7 ప్రతీ మాదిగబిడ్డ చంకన డప్పుతో నగరానికి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అశోక్ మాదిగ, ఏపూరి సోమన్న, చిరంజీవి, శివ, మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, నాగేష్, శివ, వేణు, నరేందర్ పాల్గొన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

వికారాబాద్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): ఇందిరా గాంధీ, గద్దర్‌పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు నిఖిల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంతోష్ గౌడ్‌లు అన్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడి పిలుపు మేరకు మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.

అక్రమంగా మొరం తవ్వకాలు

ఎక్స్‌కవేటర్, 5ట్రాక్టర్ల సీజ్



ఇందర్‌చెడ్ మార్గం పక్కన మొరం తవ్వకాలు

బషీరాబాద్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా అక్రమంగా కొందరు మొరం తరలిస్తున్నారనే సమాచారంతో బషీరాబాద్ తహసీల్దార్ వెంకటేష్ సీరియస్‌గా స్పందించారు. ఈక్రమంలో మొరం తవ్వకాల వద్దకు వెళ్లి ఎక్స్‌కవేటర్, ఐదు ట్రాక్టర్లను మంగళవారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని సీజ్‌చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలానికి చెందిన కొందరు కాంగ్రెస్ నాయకులు అనుమతి పేరిట ఇందర్‌చెడ్ మార్గం వద్ద గల మొరం క్వారీ నుంచి అక్రమంగా ట్రాక్టర్లలో మొరం తరలిస్తున్నారని తహసీల్దార్‌కు ఫిర్యాదు అందింది. వెంటనే తహసీల్దార్ మొరం క్వారీ వద్దకు చేరుకుని అక్కడున్న వారిని విచారించారు. అప్పటికే ప్రభుత్వ రోడ్డు పనుల కోసం 200ట్రాక్టర్ల మొరం కోసం నవాంద్గీ సొసైటీ వైస్‌చైర్మన్ అజయ్‌ప్రసాద్ రెవెన్యూ కార్యాలయంలో తీసుకున్న అనుమతి జిరాక్స్ పత్రాన్ని అక్కడున్న కొందరు తహసీల్దార్‌కు చూపిస్తూ తప్పుదోవ పట్టించారు. మొరం వేరొకచోటుకు తరలిస్తుండటంపై ఆరాతీసిన తహసీల్దార్ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 40 టిప్పుల మొరం కోసం రూ.12 వేలు డిడి కట్టి కార్యాలయంలో ఇచ్చామని మైనార్టీ నాయకుడు ఖాలేద్ చెప్పుకొచ్చారు. అనుమతి ఒకరిది తవ్వకున్న ఎలా మొరం తరలిస్తారని తహసీల్దార్ ప్రశ్నించడంతో నీళ్లు నమిలారు. ఇతరులకిచ్చిన అనుమతి పత్రంతో ట్రాక్టర్లలో మొరం తరలించినట్లు తహసీల్దార్ నిర్ధారణకు వచ్చారు. వెంటనే అక్కడున్న ఎస్కావేటర్, ట్రాక్టర్లను సీజ్ చేసి కార్యాలయానికి తీసుకు రావాలని సిబ్బందిని ఆదేశించారు. మొరం తరలిస్తూ పట్టుబడిన ఒక్కొక్క ట్రాక్టర్‌కు రూ.5వేల చొప్పున రూ.25వేలు, ఎస్కవేటర్‌కు రూ.25వేలు జరిమానా విధిస్తున్నట్లు తహసీల్దార్ వెల్లడించారు.

టూరిజం హబ్‌గా వికారాబాద్

(5వ పేజీ తరువాయి)

సీఎం అరగంటపాటు గడిపారు. కార్యక్రమంలో భాగంగా పెండ్యాల లక్ష్మీప్రియ(చైతన్య) ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. సీఎం మాట్లాడుతూ వికారాబాద్ ప్రాంత ప్రాధాన్యతను వివరించారు. నల్లగొండకు చెందిన బచ్చర్ల సత్యనారాయణ ఫ్లోరైడ్‌పై పోరాటం సాగిస్తున్నాడు. ఈయనకు రామ్‌దేవ్ రూ. 50 వేలు పారితోషకాన్ని అందించాడు. అలాగే వనజీవి రామయ్య-జానమ్మ దంపతులకు రూ.50 వేల చెక్కును సీఎం చేతుల మీదుగా అందించారు. ఎక్స్‌పీరియం పార్కు ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పార్కు నిర్మాణంతో స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఎంతో ఓపిక, పట్టుదల, కృషి, కళా పోషణ ఉంటేనే ఇలాంటి అరుదైన పార్కును ఏర్పాటు చేయడం గొప్ప విషయమని, పార్కు రామ్‌దేవ్‌ను అభినందించారు.

ప్రత్యేక ఆకర్షణగా వనజీవి రామయ్య

వనజీవి, పద్మశ్రీ అవార్డు గ్రహీత రామయ్యతోపాటుగా ఆయన భార్య జానమ్మ పార్కు ప్రారంభోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, మెగాస్టార్ చిరంజీవి వనజీవి రామయ్యతో పాటుగా ఆయన భార్య జానమ్మను శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఖమ్మం జిల్లాలోని ఓ సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన రామయ్య దంపతులు ఎంతో శ్రమకోర్చి మొక్క మొక్క నాటుతూ సంవత్సరాల తరబడి కష్టించారని సీఎం గుర్తు చేశారు. వారి శ్రమ ఫలితంగా అడవి సృష్టి జరిగిందని, వారి సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించిందన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ నారాయణరెడ్డి, ఎంపీలు సీఎం రమేశ్, అనిల్ యాదవ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, సినిమా రచయిత విజేంద్రప్రసాద్, జిల్లా మాజీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, మొయినాబాద్ మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్, ప్రముఖ యాంకర్ సుమ, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, మొయినాబాద్ మాజీ జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్, ఆయా మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మాణెయ్య జనార్దన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

అనంతగిరి.. పర్యాటక సిరి

(5వ పేజీ తరువాయి)



అనంతగిరిలో పర్యాటకాభివృద్ధి సంస్థ సర్వే నిర్వహించిన ప్రాంతం

అభివృద్ధి పనులు చేపట్టాలని, ఆ తర్వాత రెండు, మూడు దశల్లో పనులు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ పనులు చేపట్టేందుకు అనంతగిరిలో అనంతపద్మనాభస్వామి ఆలయం వెనుక వ్యూ పాయింట్ పరిసరాల్లో ఇప్పటికే అధికారులు సర్వే పూర్తి చేశారు.

మొదటి విడతలో మౌలిక వసతుల కల్పన

ఈ ప్రాంతంలో మొదట విడతగా అవసరమైన మౌలిక వసతులు కల్పించనున్నారు. అంతర్గత రోడ్లు, తాగునీరు, మరుగుదొడ్లు, సీవరేజ్ ప్లాంట్ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. పర్యాటకుల కోసం టెంట్లు ఏర్పాటు వంటి సదుపాయాలు కల్పిస్తారు. అటవీ ప్రాంతంలోని చెట్లకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోనున్నారు. అటవీ, పర్యాటక శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లనున్నారు. ఇప్పటికే స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి అధికారులు ఎకో టూరిజంపై సమీక్ష నిర్వహించారు. స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా నిర్ణయాలు తీసుకున్నారు.

'దావోస్' ప్రకటనతో చిగురిస్తున్న ఆశలు

అనంతగిరిని ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు వెయ్యి కోట్లు పెట్టుబడులు పెట్టేవిధంగా ఓ సంస్థతో ఒప్పందం చేసుకోవడంపై జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతగిరిలో ప్రపంచ స్థాయి లగ్జరీ వెల్‌నెస్ రిసార్ట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇటీవల ఈ విషయమై స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రకటన చేయడంతో అనంతగిరి పర్యాటకాభివృద్ధిపై ఆశలు చిగురిస్తున్నాయి. అనంతగిరిని ఎకో టూరిజంగానే అభివృద్ధి పరచడమే కాకుండా వెల్‌నెస్, టెంపుల్ టూరిజంగా అభివృద్ధి పరిచేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అనంతగిరిలో ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న అనంతపద్మనాభస్వామి ఆలయం ఉన్న విషయం తెలిసిందే.

సర్వే పూర్తయింది



అనంతగిరిలో ఎకో టూరిజంగా అభివృద్ధి చేసే ప్రాంతంలో ఇప్పటికే సర్వే పూర్తయింది. ఇప్పటివరకు ఎకో టూరిజం కోసం 18 ఎకరాలు కేటాయించాం. పర్యాటకాభివృద్ధి కోసం మొత్తం 217 ఎకరాలను గుర్తించాం. టెండర్ ప్రక్రియ పూర్తయింది. పర్యాటకాభివృద్ధి పనులతో అటవీ ప్రాంతంలోని చెట్లకు ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం.

- జ్ఞానేశ్వర్, జిల్లా అటవీ శాఖ అధికారి

హైదరాబాద్-బీజాపూర్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి



చేవెళ్ల పట్టణ కేంద్రంలో రిలే దీక్ష చేపట్టిన మల్లారెడ్డి

చేవెళ్ల, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్-బీజాపూర్ జాయతీ రహదారి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఓ వ్యక్తి చేవెళ్ల పట్టణ కేంద్రంలో మంగళవారం రిలే దీక్షకు పూనుకున్నాడు. షాబాద్ మండల పరిధిలోని పోతుగల్‌కు చెందిన మల్లారెడ్డి (శివ మాలధరణ వేశాడు) సామాజిక కార్యకర్త. అయితే, చేవెళ్ల పట్టణ కేంద్రం మీదుగా వెళ్లే హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణ పనులు పోలీస్ అకాడమీ నుంచి వికారాబాద్ జిల్లా మన్నెగూడ వరకు 46 కిలోమీటర్ల మేర నాలుగు లేన్ల రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని కోరాడు. ఈమేరకు చేవెళ్ల పట్టణ కేంద్రంలోని షాబాద్ చౌరస్తా వద్ద రిలే దీక్ష చేపట్టాడు. రిలే దీక్ష కొరకు చేవెళ్ల పోలీసుల నుంచి ఇటీవల అనుమతి కూడా తీసుకున్నాడు. గతంలో కూడా షాబాద్ మండల పరిధిలోని నాగర్‌గూడ బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టాలని మల్లారెడ్డి పోరాటం చేశాడు. దీక్ష చేపట్టిన మల్లారెడ్డికి చేవెళ్లలోని వివిధ పార్టీల నాయకులు మద్దతు తెలిసేందుకు సిద్ధం అవుతున్నారు.

బొంతపల్లి కుంటలో మట్టి తొలగింపు



జేసీబీతో మట్టిని తొలగింపజేస్తున్న అధికారులు

ఇబ్రహీంపట్నం, జనవరి 28(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం టౌన్ సమీపంలోని బొంతపల్లి కుంట ఎఫ్‌టీఎల్‌లో మట్టిపోసి పూడ్చడంపై ఇరిగేషన్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేస్తున్నట్లు ఏసీపీ కేపీవీ రాజు తెలిపారు. ఆక్రమణలో బొంతపల్లికుంట అనే శీర్షికన ఈనెల 26 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి ఇరిగేషన్ అధికారులు స్పందించారు. ఇక్కడ సర్వేనెం. 231, 232లలో మునీర్ అనే వ్యక్తి బొంతపల్లి కుంట ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో రాత్రికిరాత్రే టిప్పర్ల ద్వారా మట్టిపోసి చదును చేస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలనచేసి సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఇరిగేషన్ ఏఈ హరితారెడ్డి చెప్పారు. ఈ కుంట ఎఫ్‌టీఎల్ 20 ఎకరాలుండగా కొందరు దీనిని పూడ్చి వ్యాపారం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఓవైపు చెరువులు, కుంటల ఆక్రమణలపై హైడ్రా ప్రత్యక్ష చర్యలకు దిగుతున్నా.. ఇక్కడ కొందరు కుంటను పూడ్చేందుకు పూనుకోవడాన్ని అధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు.


బాధిత కుటుంబ సభ్యులతో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

అధైర్యపడొద్దు అండగా ఉంటాం

● టాస్క్ సీవోవో రాఘవేందర్ రెడ్డి

ఆమనగల్లు, జనవరి 28(ఆంధ్రజ్యోతి): అధైర్యపడొద్దు అండగా ఉంటామని టాస్క్ సీవోవో, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. నిరుపేదలను, బాధిత కుటుంబాలను ప్రభుత్వంతో పాటు ఐక్యత ఫౌండేషన్ ద్వారా అన్ని విధాల ఆదుకుంటామన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో మంగళవారం సుంకిరెడ్డి విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తోటపల్లికిచెందిన బంగారయ్య, మహేశ్, నాగమ్మ కుటుంబాలను పరామర్శించి ఫౌండేషన్ ద్వారా ఆర్థికసాయం అందజేశారు. వెంకటాపూర్ గ్రామానికి చెందిన మృతుడు నాగరాజు కుటుంబాన్ని, అనారోగ్యంతో బాధ పడుతున్న బాబు కుటుంబాన్ని రాఘవేందర్ రెడ్డి పరామర్శించారు. రాజేశ్‌రెడ్డి, అనిల్ గౌడ్, జైపాల్ రెడ్డి, బాల్‌రాజ్, అనిల్, రాజశేఖర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీను, ఇస్తారి, శివ, రవి, సం తోష్, అనిల్ కుమార్, సురేశ్, శంకర్, మ హేందర్, తదితరులున్నారు.

రూ.500 కోట్లతో గ్రామీణ రోడ్ల అభివృద్ధి

● పీఆర్ రోడ్ల ఆధునికీకరణకు రూ.15.59 కోట్లు మంజూరు
● అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల వర్తింపు
● బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ రోడ్లు
● అభివృద్ధిలో ఆచారి కలిసి రావాలి
● కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, జనవరి 28(ఆంధ్రజ్యోతి): కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలాల్లో పంచాయతీరాజ్ ఆధీనంలోని గ్రామీణ రోడ్ల ఆధునికీకరణ, మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఎంఆర్ఆర్ గ్రాంట్ ద్వారా నాలుగు మండలాల పరిధిలోని 9రోడ్ల అభివృద్ధికి రూ.15.59 కోట్లు ప్రభుత్వం విడుదల చేసినట్లు చెప్పారు. ఆమనగల్లు పట్టణంలోని కళ్యాణి గార్డెన్‌లో మంగళవారం ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, ఎండపల్లి నారాయణ, మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, ఆమనగల్లు మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్ లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కల్వకుర్తి నియోజకవర్గంలో రూ.500 కోట్లతో ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ రోడ్ల అభివృద్ధికి కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఇప్పటికే వివిధ పథకాల కింద రూ.310 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు. మంజూరైన పనులన్నింటిని త్వరలో ప్రారంభించడం జరుగుతుందని, బీఆర్ఎస్ పాలనలో గ్రామీణ రోడ్లు నిర్లక్ష్యానికి గురయ్యాయని చెప్పారు. ఇర్విన్‌నుంచి కుర్మేడ్ వరకు 8 కిలోమీటర్ల రోడ్డు మరమ్మతులకు రూ.2.40 కోట్లు, చరికొండ నుంచి పల్లె చెలుక తండా రోడ్డుకు రూ.1.18 కోట్లు, గట్టిప్పలపల్లి నుంచి జూలపల్లికి రూ.2.41కోట్లు, అందుగుల నుంచి పల్లె తండాకు రూ.2కోట్లు చింతలపల్లి నుంచి మెదక్‌పల్లికి రూ.1.96 కోట్లు, ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి అందుగులకు రూ.1.80 కోట్లు, బాలాజీనగర్ తండా నుంచి రేకుల కుంట తండా రోడ్డు రూ. 93లక్షలు, మంగళికుంట తండా నుంచి పోలెపల్లికి రూ.కోటి, తలకొండపల్లి నుంచి రావిచెడ్‌కు రూ.1.90కోట్లు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వివరించారు. విపక్షాలు అవగాహన లేకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడవద్దని సూచించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షులు జగన్, మానయ్య, ప్రభాకర్‌రెడ్డి, బీచ్యనాయక్, నాయకులు వస్పుల శ్రీశైలం, తాళ్ల రవీందర్, కల్లు రమణారెడ్డి, మండ్లీ రాములు, దారెడ్డి అంజన్‌రెడ్డి, బాల్‌రామ్, బాబా, వస్పుల శ్రీకాంత్, మహేశ్, ఫరీద్, అలీం, నాజర్, యాదగిరి, భగవాన్‌రెడ్డి, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాడెమోని శ్రీశైలం, కాలే మల్లయ్య, ఖాదర్,నర్సింహ్మ, కుమార్‌గౌడ్, నరేశ్ నాయక్, కృష్ణనాయక్, మల్లేశ్, బాల్‌రాజ్, చేగూరి వెంకటేశ్, కుమార్, పాలకుర్ల రాములు, మల్లేశ్, జహంగీర్‌అలీ, జవహర్‌లాల్, హీరాసింగ్, రఘు రాములు, జలాల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి విషయంలో ఆచారి కలిసి రావాలి

కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి విషయంలో బీజేపీ నేత ఆచారి కలిసి రావాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి కోరారు. తనకు ఎవరిపై బేషజాలు లేవని, తన ధ్యేయం, సంకల్పం నియోజకవర్గ అభివృద్ధేనని చెప్పారు. కల్వకుర్తి ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని బాధ్యతగా భావిస్తున్నానని, ఎవరిపై వ్యతిరేకత, ద్వేషం తనకు లేదన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది కాబట్టి తన పరపతిని ఉపయోగించి ఆచారి కూడా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చేలా తనవంతు కృషిచేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. అభివృద్ధి విషయంలో అందరం కలిసికట్టుగా తోడై ఈ ప్రాంత వాసి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి ప్రత్యేక నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేద్దామన్నారు. ఆమనగల్లు అభివృద్ధి విషయం లో తాను ఆచారి వద్దకు వెళ్లడానికి, ఆయన తన వద్దకు వచ్చిన స్వాగతించడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.

క్రైం కార్నర్

గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం

కొత్తూర్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): కొత్తూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇన్ముల్‌నర్వ శివారులో జేపీ దర్గా రోడ్డు పక్కన గుర్తుతెలియని వృద్ధురాలి(60) మృతదేహాన్ని మంగళవారం పోలీసులు కనుగొన్నారు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. పదిరోజుల క్రితం కొందరు వృద్ధురాలిని ఇక్కడ వదిలివెళ్లారు. నాటి నుంచి ఆమె అక్కడే ఉంటూ కాలం గడిపింది. వృద్ధురాలు మృతిచెందిన విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ సురేష్ తెలిపారు.

9 మంది పేకాటరాయుళ్ల అరెస్టు

యాచారం, జనవరి 28(ఆంధ్రజ్యోతి): కిషన్‌పల్లిలో మంగళవారం రాత్రి మహేశ్వరం జోన్ ఎస్‌వోటీ 9మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. కిషన్‌పల్లిలోని ఓ వెంచర్‌లో వివిధ ప్రాంతాలకు చెందిన 9 మంది పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారమందింది. దాంతో దాడిచేసి రూ.71వేల నగదు, 9సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని యాచారం పోలీసులకు అప్పగించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎ.నర్సింహారావు తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


కార్మికులతో కలిసి మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు నర్రా గిరి

శంషాబాద్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల కార్మికులందరితో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేపడతామని సీపీఐ ఇన్‌చార్జి, భవన నిర్మాణదారుల సంఘం రాష్ట్ర నాయకుడు నర్రా గిరి అన్నారు. శంషాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తా, రాళ్లగూడరోడ్, రైల్వేకమాన్‌ల వద్ద గల లేబర్ అడ్డాల్లోని కార్మికులతో గిరి, కార్మిక సంఘం నాయకులు రాజు, నరేష్‌లతో కలిసి మంగళవారం సాయంత్రం మాట్లాడారు. కార్మికుల అడ్డాల వద్ద మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, రూ.5 భోజన సదుపాయం కల్పించేందుకు క్యాంటీన్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలను సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే శంషాబాద్‌లో కార్మికులతో కలసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

పాఠ్యాంశంగా రోడ్డు ప్రమాదాల అంశం

● అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వాన్ని ఒప్పిస్తా ● విద్యార్థి దశ నుంచే అవగాహన ఉండాలి
● రోడ్డు భద్రతా ప్రమాణాలు తప్పక పాటించాలి ● షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్ అర్బన్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి, పాఠ్యాంశంగా పెట్టడానికి ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం షాద్‌నగర్ మినీ స్టేడియం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై ఎంవీఐ కార్యాలయం వరకు కొనసాగింది. షాద్‌నగర్ ఎంవీఐ వాసు ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా అతివేగం, మద్యం సేవించి వాహనాలను నడపడం, హెల్మెట్, సీటు బెల్ట్ ధరించకపోవడంతో తరచూ ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయని అన్నారు. పోయిన ప్రాణాన్ని తిరిగి తేలేని ప్రాణాల పరిరక్షణ కోసం రోడ్డు భద్రతపై ప్రతీఒక్కరు సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని ఎమ్మెల్య శంకర్ కోరారు. విద్యార్థి దశనుంచే వాహనాల డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకొని, సురక్షిత ప్రయాణం పొందడానికి వీలుగా రోడ్డు భద్రతపై పాఠ్యాంశాన్ని పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తానని ఆయన అన్నారు. రవాణా, పోలీసు శాఖలు రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం ప్రజల్లో మరింతగా అవగాహన పెంచాలని ఎమ్మెల్యే శంకర్ కోరారు. డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ జి. సదానందం మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణ అవగాహన సదస్సులు, ర్యాలీలను నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని ఆయన కో రారు. మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ బాబర్, ఏసీపీ రంగస్వామి, సీఐ విజయ్‌కుమార్, ఎస్సై బల్‌రామ్, ట్రాఫిక్ ఎస్సై రవీంద్రనాయక్, లారీ ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్డీ సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

కందుకూరు, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్‌పీపీఎస్‌ఈయూ జిల్లా కోశాధికారి డాక్టర్ ఎండీ బషీర్ డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్న భోజన సమయంలో ఆ సంఘం నేతలతో కలిసి నేదునూరు ఉన్నత పాఠశాలలో నిరసన తెలిపి యుపీఎస్ పత్రాలను దహనం చేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. హెచ్‌ఎం శ్రీనివాసశర్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


కందుకూరు : నేదునూరు పాఠశాలలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

సీపీఎస్‌ను రద్దు చేయాలి


చౌదరిగూడ : కొందుర్గు తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న పీఆర్టీయూ నాయకులు

చౌదరిగూడ, జనవరి 28(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు నష్టం చేకూర్చే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కొందుర్గు మండల పీఆర్‌టీయూ నాయకులు కొందుర్గు తహసీల్దార్ రమేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ 1980 రూల్స్ ప్రకారం సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. అన్ని రాష్ట్రాలు సీపీఎస్ రద్దు చేశాయని, తెలంగాణలో ఎన్నికల సమయంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమండ్ చేశారు. పీఆర్‌టీయూ రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి, పీఆర్‌టీయూ నాయకులు వంశీధర్, అనురాధ, రజిత, జంగయ్య, వెంకట్రావు, ఉషాకిరణ్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు


ఎంపీ మల్లు రవికి ఆహ్వాన పత్రిక అందిస్తున్న నాయకులు

తలకొండపల్లి, జనవరి 28(ఆంధ్రజ్యోతి): ఆలయాల అభివృద్ధికి, దైవ కార్యక్రమాలకు ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటునందిస్తుందని నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. వెల్జాల శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ నిర్వాహకులు మంగళవారం ఎంపీ మల్లు రవిని ఆలయ అభివృద్ధి గూర్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఫిబ్రవరి 7 నుంచి 9వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ఆలయ ధర్మకర్త జి.శ్రీనివాస మూర్తి ఆధ్వర్యంలో నాయకులు ఎంపీకి ఆహ్వాన పత్రికను అందజేశారు. వెల్జాల ఆలయాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అందుకు అవసరమైన నిధులు మంజూరు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విన్నవిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు చర్ల వెంకట్‌రెడ్డి, అశోక్‌బాబు, నర్సింహులు, అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

నాన్ లేఅవుట్ ప్లాట్లకు పర్మిషన్ ఇప్పించండి

● ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు రియల్టర్ల వినతి

షాద్‌నగర్ అర్బన్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): నాన్ లేఅవుట్ ప్లాట్ల క్రయవిక్రయాలకు అనుమతులిప్పించాలని షాద్‌నగర్ రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కోరారు. ఈమేరకు ఆయనకు వినతి పత్రాన్ని ఇచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యేను కలిసి నాన్ లేఅవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లను నిలుపుదల చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతులిప్పిస్తే ప్రజల సమస్యలు తొలగడమే కాకుండా ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నాయకులు పి.రాజుగౌడ్, కబీర్ అహ్మద్, మంచిరేవుల అశోక్, సతీష్, అజ్మీత్, గిరిబాబు, దాస రమేష్, ప్రభాకర్‌చారి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను విమర్శించే నైతిక హక్కు జంగారెడ్డికి లేదు


మాట్లాడుతున్న సురేందర్‌రెడ్డి, దశరథ, జయేందర్‌ముదిరాజ్

కందుకూరు, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డికి లేదని ఏఎంసీ మాజీ చైర్మన్ ఎస్.సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మన్నె జయేందర్‌ముదిరాజ్, సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్‌లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి భిక్షతోనే బీఆర్ఎస్ బీఫాంతో జడ్పీటీసీగా గెలుపొంది, నేడు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే నీవు పార్టీ మారి ఉండేవాడివా అని ప్రశ్నించారు. నాడు తమ ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టించిన జంగారెడ్డి నేడు కాంగ్రెస్ ప్రభుతాన్ని కూడా అలాగే చేస్తాడని తెలిపారు. ప్యాక్స్ డైరెక్టర్లు శేఖర్‌రెడ్డి, ఆనంద్, నాయకులు తాళ్ల కార్తీక్, దేవీలాల్ నాయక్, జంగయ్య, ప్రవీణ్‌నాయక్, దీక్షిత్‌రెడ్డి, ఎస్.సుదర్శన్‌రెడ్డి, మన్నె నరేందర్‌ముదిరాజ్, మంచన రాజశేఖర్‌గుప్త, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

యాచారం, జనవరి 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని నందివనపర్తిలో గల 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా నేడు(బుధవారం) విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో అధికారులు తెలిపారు. నందివనపర్తి, అయ్యవారిగూడ, కొమ్మోనిబాయి, బొల్లిగుట్టతండా నజ్దిక్‌సింగారంతో పాటు వ్యవసాయానికి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

కళాశాల భవన నిర్మాణానికి రూ.11 లక్షల విరాళం

షాద్‌నగర్ అర్బన్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): దాతల సహకారంతో నిర్మిస్తున్న షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనానికి ఫరూఖ్‌నగర్ మండలంలోని చింతగూడ శివారులో గల సౌత్‌గ్లాస్ యజమాని శైలేష్‌కుమార్ రూ.11 లక్షల విరాళం ఇచ్చారు. మంగళవారం ఎమ్మెల్యే శంకర్‌కు చెక్కు ఇచ్చారు. శైలేష్‌కుమార్ విరాళం ఇవ్వడం అభినందనీయమని ఈ సందర్భం గా ఎమ్మెల్యే వీర్లపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులున్నారు.

తుక్కుగూడ మున్సిపాలిటీ ప్రత్యేకాధికారిగా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ


శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న కమిషనర్ వాణి

మహేశ్వరం, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ పాలకవర్గాల పదవీకాలం పూర్తి కావడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. తుక్కుగూడకు ప్రత్యేకాధికారిగా నియమితులైన బి. శ్రీనివాస్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. తుక్కు గూడ మున్సిపల్ కమిషనర్ వాణి, మేనేజర్ పర్వతాలు, ఏఈ గుణకర్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న ప్రతీఒక్కరు సమయపాలన పాటించడంతో పాటు విధినిర్వహణలో నిర్లక్ష్యం, లోపాలు కనిపించకూడదన్నారు.

పూర్వ విద్యార్థుల ఉదారత పాఠశాల పునర్నిర్మాణానికి విరాళాలు

షాద్‌నగర్ రూరల్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): అక్షరాలు నేర్పిన పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో పునర్నిర్మాణానికి ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థులు విరాళాలు అందించారు. ఫరూఖ్‌నగర్ మండలం చిన్న చిల్కమర్రి ప్రాథమిక పాఠశాల చాలా కాలంగా మరమ్మతులకు నోచుకోలేక లేక శిథిలావస్థకు చేరుకుంది. దాంతో హెచ్‌ఎం వలిగి కృష్ణ గణతంత్ర వేడుకలకు హాజరైన పూర్వ విద్యార్థులకు పాఠశాల దుస్థితిని వివరించారు. స్పందించిన వారు బుధవారం పాఠశాలలో సమావేశమై.. తమ వంతు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. పల్లె శ్రీనివాస్‌రెడ్డి రూ.లక్షా వేయి, కొత్త చంద్రశేఖర్ రూ.లక్ష, గడ్డం యాదగిరి రూ.21వేలు, చాకలి సత్యం రూ.21వేలు, పల్లె నర్సింహరెడ్డి రూ.18వేలు, యాదయ్య ముదిరాజ్ రూ.18వేలు, పెంటయ్య రూ.5వేలు, నర్సింహ రూ.5వేలు, శ్రీశైలం రూ.5వేలు, భూపతిరెడ్డి రూ.3వేలు, వీరయ్య రూ.3వేలు, శ్రీనివాస్ రూ.2500, మహేష్ రూ.2వేలు, దశరథ్ రూ.2500 విరాళం అందించారు. ఈ సందర్భంగా వారిని హెచ్‌ఎం అభినందించారు.

ఎమ్మార్పీఎస్ సమావేశానికి తరలిన నాయకులు

కందుకూరు, జనవరి 28(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహేశ్వరం కేంద్రంలో నిర్వహించిన మహాసభకు కందుకూరు మండలం నుంచి ఆ సంఘం నేతలు భారీగా తరలివెళ్లారు. ఆ సంఘం మండల శాఖ అధ్యక్షుడు మల్లెపల్లి కృష్ణమాదిగ ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు మంగళవారం మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై డప్పు వాయిద్యాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ జంగారెడ్డి మద్దతు పలికారు. ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి చిర్ర సాయిలు, మంద సాయిలు, మస్కు బాబు, జి.భిక్షపతి, దేవేందర్, మంద నర్సింహ, వెంకటేష్, జె.పెద్దరామయ్య, పాండు, రాజు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

ఆమనగల్లు, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోయి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ పిలుపునిచ్చారు. విపక్షాలు ప్రభుత్వంపై విమర్శలు వీడి అభివృద్ధిలో కలిసి రావాలని కోరారు. ఆమనగల్లు పట్టణంలో మంగళవారం అభివృద్ధి కార్యక్రమాల అమలు, పార్టీ బలోపేతంపై ఆమనగల్లు , కడ్తాల, మాడ్గుల, తలకొండపల్లి మండలాల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న నాలుగు పథకాల గూర్చి ప్రజలకు వివరించాలని నర్సింహ కోరారు. రాష్ట్రంలో ప్రజారంజక పాలన చూసి ఓర్వలేని విపక్షాలు కుట్ర రాజకీయాలు సాగిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో పథకాల ద్వారా ప్రజలకు మరింత చేరువైందన్నారు. విపక్షాల విమర్శలను పార్టీ శ్రేణులు ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. నాయకులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, భట్టు కిషన్‌రెడ్డి, జగన్, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, గుర్రం కేశవులు, వస్పుల మానయ్య, తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని వినతి

ఆమనగల్లు, జనవరి 28(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు పట్టణంలో ఆర్డీవోతో పాటు అన్ని డివిజన్ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు వస్పుల మానయ్య, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కేశవులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కాంగ్రెస్ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

చేవెళ్ల జీపీ.. 'పురపాలిక'గా మార్పు

● బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు

చేవెళ్ల, జనవరి 28 (ఆంధ్రజ్యోతి) : చేవెళ్ల గ్రామ పంచాయతీని ప్రభుత్వం మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడంతో మంగళవారం సంబంధిత ఉన్నతాధికారులు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్‌గా కృష్ణమోహన్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న విషయం తెలిసిందే. అయితే, మంగళవారం చేవెళ్ల గ్రామ పంచాయతీలో ఉన్న అన్ని రికార్డులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం పేరును తొలగించి పురపాలక సంఘ కార్యాలయం-చేవెళ్ల అని రాయించారు. ఇకనుంచి చేవెళ్ల పంచాయతీగా కాకుండా మున్సిపల్ కార్యాలయంగా కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు. కాగా, చేవెళ్ల మున్సిపాలిటీలో విలీనమైన మల్కాపూర్, కేసారం, దేవునిఎర్రవల్లి, ఊరెళ్ల, రామన్నగూడ, ఇబ్రహీంపల్లి, దామరగిద్ద తదితర గ్రామ పంచాయతీల్లో సైతం ఒకటి రెండు రోజుల్లో అధికారులు సందర్శించి పంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకొని చేవెళ్ల మున్సిపల్ కార్యాలయానికి తరలించనున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో రుద్రసహిత శత చండీయాగం


పూజలో ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, పూర్ణాహుతిలో తీగల కృష్ణారెడ్డి

కందుకూరు, జనవరి 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని దాసర్లపల్లిలో మూడురోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించిన రుద్రసహిత శత చండీయాగం మంగళవారం మధ్యాహ్నం ముగిసింది. వేద పండితులు రాజుశర్మ ఆధ్వర్యంలో 108 యజ్ఞ గుండాలను ఏర్పాటుచేసి భక్తిశ్రద్ధలతో యాగాన్ని నిర్వహించారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తీగల కృష్ణారెడ్డి, జైపాల్ యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కన్వీనర్ ఎల్మటి దేవేందర్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. లోక కళ్యాణార్థం జరిగే విశేషమైన, మహా పుణ్యప్రదమైన యాగంలో పాల్గొని పూజలు చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు టి.లక్ష్మణ్‌ముదిరాజ్, జిట్ట రాజేందర్‌రెడ్డి, మంద జ్యోతి. పున్న భిక్షపతి, మంద పాండు, నిమ్మ అంజిరెడ్డి, ఎగ్గిడి సత్తయ్య, ఎన్ నర్సింహారెడ్డి, అంబటి యాదగిరి, చిలుకల రఘునదన్‌కుమార్, సురేష్, శ్రీనివాస్, మల్లేష్, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు.

సర్వాయి పాపన్నగౌడ్ జీవితం స్ఫూర్తిదాయకం

ఆమనగల్లు, జనవరి 28(ఆంధ్రజ్యోతి): సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. ఆమనగల్లులో కాటమయ్య గుట్టపై ఈనెల 31న నిర్వహించే పబ్బతి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ, సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహ విష్కరణ కార్యక్రమాల విజయవంతంపై మంగళవారం ఆలయ ఆవరణలో సన్నాహక సమావేశం నిర్వహించి కరపత్రాలు పోస్టర్లను ఆవిష్కరించారు. ఆహ్వాన పత్రికలను నిర్వాహకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జాజుల శ్రీనివాస్ గౌడ్‌లకు సంఘం నాయకులు అందించారు.

సంక్షిప్తంగా..

శంషాబాద్ రూరల్ : ఇంటర్ స్కూల్ రీసైక్లింగ్ చాంపియన్ షిప్‌లో శంషాబాద్ మండలంలోని పాలమాకుల మోడల్ స్కూల్, కళాశాలకు ప్రథమ బహుమతి దక్కింది. ఐటీసీ వెల్‌బీయింగ్ ఔట్ ఆఫ్ వేస్ట్ కార్యక్రమం ద్వారా మూలాధార విభజన, రీసైక్లింగ్ యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థులకు వివరించి ప్రోత్సహించింది. ఐటీసీ వారు వావ్ కార్యక్రమం ద్వారా నిర్వహించే ఇంటర్ స్కూల్ రీసైక్లింగ్ చాంపియన్‌షిప్‌లో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి అందుకుంది. ప్రిన్సిపాల్ రజనికుమారి బహుమతి అందుకున్నారు. వ్యక్తిగత విభాగంలో రాష్ట్రంలోనే ఉత్తమ ప్రతిభ కనబర్చిన మోడల్ స్కూల్ విద్యార్థిని దీక్షితను కూడా సత్కరించారు.

తలకొండపల్లి : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్‌యాదవ్ ఊరుకొండ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తలకొండపల్లి : గట్టిప్పలపల్లిని మండల కేంద్రం చేయాలని చేపట్టిన రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం 89వ రోజుకు చేరాయి. జేఏసీ నాయకులు, మహిళలు, యువకులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

కేశంపేట, జనవరి 28(ఆంధ్రజ్యోతి): రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కేశంపేట మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యెన్నం శ్రీధర్ రెడ్డి సూచించారు. గత ఆదివారం కమ్మదనం నుంచి కేశంపేట వరకు బీటీ రోడ్డు ప్యాచ్ వర్క్‌లను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించినట్లు తెలిపారు. మంగళవారం కేశంపేట సమీపంలో ప్యాచ్‌వర్క్ పనులను గ్రామస్తులతో కలిసి శ్రీధర్‌రెడ్డి పరిశీలించారు. ప్యాచ్ వర్క్ పనులకు ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ప్యాక్స్ డైరెక్టర్ చంద్రశేఖర్, యుగంధర్, సునీల్, దత్తు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కేశంపేట గ్రామస్తులు